మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

మాట్లాడుతున్న డా. పిడమర్తి రవి

ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

ఏ బి సి డి వర్గీకరణ అమలు చేయాలి మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి డా పిడమర్తి రవి

మక్తల్ టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలని వాటిని ఏబిసిడిలు పంచాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డా"పిడమర్తి రవి అన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మండల కేంద్రంలో మాదిగల బాబాసాహెబ్ అంబేద్కర్ కూడలి వద్ద మాట్లాడుతూ రాష్ట్రంలో ఆ ప్రభుత్వం 20 శాతానికి ఎస్సీ రిజర్వేషన్లు పెంచిందని, కర్ణాటక ప్రభుత్వం 17 రిజర్వేషన్ పెంచాలని రిజర్వేషన్ పెంచితే చలానా రాష్ట్రంలో ఉన్న మాల మాదిగల మధ్య విభేదాలు తగ్గుతాయని తద్వారా మాదిగల మాల దామాషా ప్రకారం రిజర్వేషన్లు వస్తాయని. భారతదేశంలోని వ్యతిరేకమైన బిజెపి మనువాద ప్రభుత్వం ఈ వి డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లలో రెండు శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు 10 రిజర్వేషన్ కల్పించడం సాధ్యమైనప్పుడు జనాభాలో అత్యధికంగా ఉన్న దళితుల జనాభా దామాషాకు అనుగుణంగా భారతదేశ వ్యాప్తంగా 20 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించిన ప్రకటనకు అనుగుణంగా మాదిగలకు 14 శాతం గురించి రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు జనాభాకు అనుకూలంగా - మిగతా4లో..

ఆత్మగౌరవంతో
బతకాలనేది పేదల కల

వనపర్తి ప్రతినిధి డిసెంబరు 5 ప్రభాతవార్త : ఆత్మగౌరవంతో బతకాలనేది పేదల కల అని, ఇందిరమ్మ ఇండ్లతో వారి కలను సాకారం చేయడం ప్రభుత్వ ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గురువారం సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం మొబైల్ యాప్‌ను గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా సహచర మంత్రులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఎన్ఐసి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ హాజరయ్యారు. సీఎం రేవంత్ మాట్లాడుతూ రోటీ, కపడా, ఔర్ మకాన్ అనేది ఇందిర మ్మ నినాదమని, ఇల్లు, వ్యవసాయ భూమిని ప్రజలు ఆత్మగౌరవంగా భావిస్తారన్నారు. అందుకే ఇందిరాగాంధీ దశాబ్దాల క్రితమే ఇళ్లు, భూపంపిణీ పథకాలను ప్రారంభించారన్నారు. రూ.10 వేలతో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం నేడు రూ.5 లక్షలకు చేరుకుందన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. అర్హులైన వారికే ప్రభుత్వ ఇల్లు చెందాలనేది మా లక్ష్యమని, తొలి దశలో 4 లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు ఇచ్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం మొబైల్ యాప్ ద్వారా శుక్రవారం నుంచి లబ్దిదారుల నమోదు చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో డీఈ హౌసింగ్ రితోభ, ఏఈ తదితరులు పాల్గొన్నారు. ఫోటోరైటప్ : 5గద్వాల2: వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన అదనప కలెక్టర్ సంచిత్ గంగ్వార్

మొబైల్ యాప్ ను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, బట్టి విక్రమార్క

రైతు సంక్షేమానికి పెద్దపీట

- జడ్చర్లలో 31,544మందికి రూ.250 కోట్ల రుణమాఫీ
- త్వరలోనే కొల్లూరు మండలం చేస్తాం..
- నవాబుపేట మార్కెట్ కమిటీ ప్రమాణీ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 5, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని నవా బుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రైతులకు చేసిన రుణమాఫీ వారి మిత్తిలకే సరిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. జడ్చర్ల నియోజకవర్గంలోనే 31, 544 మంది రైతులకు మొత్తంగా రూ.250కోట్ల వరకు రుణమాఫీ జరిగిందన్నారు. కొల్లూరును మండలం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరినట్లు గుర్తు చేశారు. తప్పకుండా రాబోయే రోజుల్లో కొల్లూరు మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటివరకు జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల కోసం రూ.153 కోట్ల నిధులను తీసుకొచ్చానని చెప్పారు. మొన్న దొండ్లపల్లి నుంచి ఇప్పటూరు వరకు దాదాపు కోటీ 68లక్షలతో రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో కుచ్చర్కల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.5 లక్షలతో శంకుస్థాపన చేసి పనులు పూర్తి చేయలేదని విమర్శించారు. అదే కాంపౌండ్ వాల్ నిర్మాణానికి తాను రూ.10 లక్షలతో శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. నవాబ్‌పేట్ మండల కేంద్రంలో 6ఎకరాల భూమిని కేటాయిస్తే మినీ స్టేడియంను మంజూరు చేయిస్తానని తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా హరిలింగం, వైస్ చైర్మన్‌గా తులసీరామ్ నాయక్‌తోపాటు 14 మంది డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేశారు.

మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, వాకిటి శ్రీహరి

విద్యార్థులు ఉన్నత
శిఖరాలు చేరుకోవాలి

- పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులపైనే.. • ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మహబూబ్‌నగర్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 5, ప్రభాతవార్త: పిల్లల భవిష్యత్తు తల్లితండ్రుల పైన ఆధారపడి ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన పిల్లలు బాగా కష్టపడి చదువుకుంటే వారి భవిష్యత్తుకు బాటలు వేసిన వాళ్లమవుతామని, ప్రతి రోజు పిల్లలు కాలేజ్‌కు వచ్చి చదువుకునే విధంగా తల్లితండ్రులు బాధ్యత తీసుకోవాలని, వారు చదువుతున్నారా లేదా అన్న విషయాన్ని గమనించి వారికి సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు. మన పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఇక దూరప్రాంతాలకు వెళ్లకుండా మన పాలమూరు యూనివర్సిటీలోనే ఇంజనీరింగ్, లా వంటి నూతన కోర్సులు కూడా వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్నాయని చెప్పారు. మెడికల్, ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ కోసం శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంచిగా చదువుకొని మంచి ర్యాంకు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి అని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, లెక్చరర్స్ మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం న్యూగంజ్, సింహాగిరిలోని దేవాలయ నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

శివశక్తి నగర్ శివాలయల నూతన కమిటీ ప్రమాణస్వీకారం

మహబూబ్‌నగర్ పట్టణంలోని శివశక్తి నగర్‌లోని శివాలయం నూతన పాలకవర్గ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాలకమండలి సభ్యులతో దేవాలయ శాఖ ఇన్స్పెక్టర్ వీనాద్రి గారు ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఎమ్మెల్యే గారు పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ఈ దేవాలయాన్ని కాపాడుకుందామని, ఒక కుటుంబం మాదిరిగా అన్ని కులాల వారిని కలుపుకొని, అందరిని కలుపుకొని ముందుకు పోవాలని ఎమ్మెల్యే కోరారు.

డేటా ఎంట్రీలో తప్పులు ఉండొద్దు

- ధరణి దరఖాస్తులు పెండింగ్ ఉంచొద్దు
- రేపు ముసాయిదా జాబితా ప్రచురించాలి
- కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం
- తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులతో సమీక్ష

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 5, ప్రభాతవార్త: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పరిశీలించి తప్పులు ఉంటే సవరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం మయూరి ఎకో పార్క్ సమావేశ మందిరం లో తహశీల్దార్ లు,ఎం.పి.డి. ఓ లు,మండల ప్రత్యేక అధికారుల తో నిర్వహించిన సమావేశం లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే,ధరణి,సి.ఎం.కప్,గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్,ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం లో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే , గ్రామపంచాయతీ వార్డ్ వారీగా డేటా ను కుటుంబాల సంఖ్య పరిశీలన చేయాలని,తప్పులు ఉంటే సరి చేయాలని పంచాయతీ కార్యదర్శులు,ఎం.పి.డి. ఓ లు,మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులను మండలంల వారీగా సమీక్షించారు. ధరణి పోర్టల్ లో585 దరఖాస్తులు పెండింగ్ పరిష్కరించాలని తహసీల్దార్ లను ఆదేశించారు. ఓటర్ జాబితా సవరణ లో భాగంగా వచ్చిన ఫారం 6,7,8 దరఖాస్తులు పెండింగ్ పరిష్కరించాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం గుర్తించిన పోలింగ్ కేంద్రాల జాబితా జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం తో ఈనెల 7న ముసాయిదా జాబితా ప్రచురించాలని ఎం.పి.డి. ఓ లను ఆదేశించారు. ఈ నెల 7 నుంచి 12 వరకు అభ్యంతరాలను,సూచనలు స్వీకరించాలని,జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం తో ఈ నెల 17 న తుది జాబితా ప్రచురించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు ఆప్ ప్రారంభించినట్లు,ఇందుకు సంబంధించి మార్గదర్శకాల ప్రకారం వివరాలు నమోదు చేయాలని అన్నారు. సి.ఎం.కప్ పోటీలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి

హాజరైన అధికారులు

చిన్నారికి 'ఊపిరి' పోద్దాం..

- చిన్నపాపకు పెద్ద ఆపద
- ఆడుకుంటూ టర్పెంటైన్ ఆయిల్ తాగిన చిన్నారి
- చికిత్సకోసం రూ.20లక్షల ఖర్చవుతుందన్న వైద్యులు
- దాతల కోసం ఎదురుచూపులు
- పాలమూరు రెడ్డి సేవాసమితి సభ్యులు ఒక్క రోజులో రూ.42వేల జమ

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 5, ప్రభాతవార్త: చిన్నారి ఆడుకుంటూ వెళ్లి టర్పెంటైన్ ఆయిల్ తాగడంతో తీవ్ర అస్వస్థతకు గురైన చిన్నారిని దవాఖానలో చేర్పించారు. చికిత్స చేసిన వైద్యులు రూ.20లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. నిరుపేద కుటుంబం కావడంతో దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్‌నగర్ జిల్లా కౌకుంట్ల మండలం దాసర్పల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి, అశ్విని దంపతుల కూతురు బేబీ తేజస్విని రెడ్డి (9 నెలలు) ఆడుకుంటూ పొరపాటున టెర్పెంటైన్ ఆయిల్ తాగడంతో పాపకు ప్రాణాపాయ స్థితిలో -మిగతా4లో..

చికిత్స పొందుతున్న చిన్నారి తేజస్విని

రేపటి నుంచి సీఎం కప్ క్రీడలు

- 7,8 తేదీల్లో గ్రామ స్థాయి నుంచి ప్రారంభం
- క్రీడలను విజయవంతం చేయాలి
- పోటీల నిర్వహణకు కమిటీలు
- సమీక్షించిన కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 5, ప్రభాతవార్త: ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా గ్రామ,మండల,జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న సి.ఎం. కప్ పోటీలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం సి.ఎం. కప్ పోటీల నిర్వహణ సన్నద్ధతపై మహబూబ్ నగర్ పట్టణంలో ఇండోర్ స్టేడియం లో జిల్లా అధికారులు, ఎం.ఈ.ఓలు, వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడా సంఘాలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి మెడల్స్ తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈనెల 7నుండి 2025 జనవరి 2 వరకు గ్రామ,మండల,జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి వరకు సీఎం కప్ క్రీడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో భాగంగా ఈనెల 7,8 తేదీల లో గ్రామాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 10 నుండి 12 వరకు మండల స్థాయిలో, ఈ నెల 16 నుండి 21 వరకు జిల్లాస్థాయి లో, ఈ నెల 27 నుండి 2025 జనవరి 2 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందుకు గాను గ్రామ,మండ ల,జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ,మండల -మిగతా4లో..

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు అందరూ
చేనేత వస్త్రాలు ధరించాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల, డిసెంబరు 5 ప్రభాతవార్త : చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు, చేనేత వస్త్రాలు ధరించి, మాటల కన్నా చేతల ద్వారా మార్పును చూపించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు ప్రజా పాలనప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత సంబరాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా డిసెంబరు 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగం రెండవ స్థానం ఆక్రమించిందని, గద్వాల చేనేత చీరలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఖ్యాతి పొందాయని, భౌగోళిక గుర్తింపు (జీఐ ట్యాగ్)కూడా సాధించాయని తెలిపారు. చేనేత రంగ కార్మికులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కొత్త పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఇందులో థ్రిఫ్ట్ ఫండ్, పాలవడ్డీ పథకాల కింద రుణాలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో చనిపోయిన 10 మంది నేత కార్మికుల కుటుంబాలకు చేయూత అందించేందుకు చేనేత భీమ పథకం క్రింద రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగాభివృద్ధికి విశేష కృషి చేస్తుందన్నారు. మీరు చూడాలని కోరుకునే మార్పుకు మీరు స్వయంగా మారాలి అనే గాంధీజీ వాక్యాన్ని ఉదహరిస్తూ, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి మాటలకంటే చేతల ద్వారా మార్పును చూపించాల్సిన అవసరం ఉందని అన్నారు. చేనేత రంగం భారత స్వాతంత్ర్య పోరాటంలో కూడా కీలక పాత్ర పోషించిందని, ఖాదీ ఉద్యమాన్ని ప్రస్తావించారు. వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగం దేశంలో రెండో అతిపెద్ద ఉపాధి మార్గమని అన్నారు. ఈరోజుల్లో పాశ్చాత్య పోకడలు పెరుగుతున్న నేపథ్యంలో, భారతీయ సంప్రదాయమైన చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని తెలిపారు. చేనేత వృత్తిలోని నైపుణ్యాన్ని యువత తెలుసుకొని నేర్చుకోవాలని, ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించి, అవగాహన పెంచితే చేనేత రంగాన్ని కాపాడిన వారమవుతామని పేర్కొన్నారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన గద్వాల చీరల స్టాళ్లను ప్రారంభించి, వాటి ప్రత్యేక డిజైన్లను చూసి స్థానిక చేనేత ఉత్పత్తుల్ని అభినందించారు. అనంతరం చేనేత వృత్తిలో నైపుణ్యం పొందిన చేనేత కార్మికులను, ఫ్యాషన్ షోలో పాల్గొన్న విద్యార్థినిలను,వివిధ పాఠశాలలు కళాశాలల్లో వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా మేమెంటోలు, సర్టిఫికెట్లతో ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికులకు 6.05 లక్షల రూపాయల పావలవడ్డీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య, ఉప సంచాలకులు నాగలత, సహాయ సంచాలకులు భిక్షపతి, జెడ్పీ సిఈఓ కాంతమ్మ, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత స్టాల్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

ప్రజాపాలన విజయోత్సవ దినోత్సవంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

క్షయ వ్యాధిని నివారిద్దాం : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి డిసెంబరు 5 ప్రభాతవార్త : జిల్లాలో క్షయ వ్యాధిని నివారించేందుకు చేపడుతున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. 2025 మార్చి, 24 నాటికి క్షయ వ్యాధిని దేశం నుండి పారద్రోలడనికి భారత ఆరోగ్య శాఖ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను వనపర్తి జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు గురువారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గురువారం హైదారాబాద్ నుండి వచ్చిన రాష్ట్రస్థాయి నిపుణులు జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు, మెడికల్ సూపర్వైజర్లకు 100 రోజుల్లో క్షయ వ్యాధి గ్రస్తులను ఏవిధంగా గుర్తించాలి, వైద్య పరీక్షలు, వైద్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి పరీక్షలు లక్ష్యం మేరకు చేయనందువల్ల భారత వైద్య ఆరోగ్య శాఖ వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాగా గుర్తించిందన్నారు. డిసెంబర్ 7 నుండి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న ప్రతి ఒక క్షయ వ్యాధిగ్రస్తులకు గుర్తించి వైద్యం చేయాల్సి ఉంటుందన్నారు. ఆశా, ఏ ఎన్.యం లు ఇంటింటికి తిరిగి కుటుంబంలో ఎవరికైనా 2 వారాలకు పైగా తెమడతో కూడిన దగ్గు రావడం, జ్వరం, నీరసం, ఆకస్మాత్తుగా బరువు తగ్గడం, పొగ త్రాగే వారిని, తరచూ మద్యపానం చేసేవారిని గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వనపర్తి జిల్లాలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు వైద్య సిబ్బంది గట్టిగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎ శ్రీనివాస్, ఉప వైద్య అధికారి డా .బి. శ్రీనివాస్, క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, డబ్లూ.హెచ్.ఒ స్టేట్ కన్సల్టెంట్ డా. మహేష్, డా. భాను కిరణ్, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలన పై మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి అన్నిరుణాలు గ్రౌండింగ్ చేయాలి

వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న బ్యాంకు రుణాలు డిసెంబర్, 21 నాటికి వందశాతం గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి బ్యాంకర్లను ఆదేశించారు .గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్లతో ప్రత్యేక జిల్లా స్థాయి సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 21న వనపర్తి జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన యం.ఎస్.యం.ఈ, పి.యం. ఈ .జి.పి, స్టాండ్ అప్ ఇండియా, ముద్ర, ప్రధానమంత్రి విశ్వకర్మ, సంక్షేమ శాఖలకు సంబంధించిన సబ్సిడీ రుణాలు, పి.యం స్వనిధి లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి అన్ని రుణాలు గ్రౌండింగ్ చేయించాలని ఆదేశించారు. ఒక్కో బ్యాంకుకు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన లక్ష్యాల పై సమీక్ష నిర్వహించారు. లక్ష్యాలు వంద శాతం పూర్తి కావాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్, నాబార్డ్ డి డి యం షణ్ముఖ చారి, సి.జి.టి.యం.ఎస్.ఈ మూర్తి, పి.డి డిఆర్డిఏ ఉమా దేవి, బ్యాంక్ మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

చిన్న చింతకుంట, డిసెంబరు 5 ప్రభాతవార్త : బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గురువారం స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డికి టిఎఫ్ టియు అనుబంధ సంఘమైన తెలంగాణ బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. తెలంగాణ బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి.యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మికుల బ్రతుకులు అధ్వానంగా మారాయన్నారు. కనీస వేతన జీవో ఎంఎస్ వివీ 41ని 2011లోవచ్చిన అప్పటి ఉమ్మడి ఆంధ్రపదేశ్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి జీవో వివీ 80 ను తెచ్చి అబయన్స్‌లొ పెట్టడంతో అప్పటి నుండి ఇప్పటివరూ బీడీ కార్మికుల కు కనీస వేతన జీవో లేకపోవడంతో యజమానులు బీడీ కార్మికుల కు సరియైన వేతనం ఇవ్వడం లేదన్నారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరారు. బీడీ కార్మికులకు అనారోగ్యాల పాలైతే సరైన వైద్యం కోసం డిస్పెన్సరీ ఆసుపత్రి లేదు. బీడీ కార్మికలకు మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించాలని, అర్హులైన బీడి కార్మికులకు జీవన భృతి 4016,ఇల్లు నిర్మించుకొనుటకు ఐదు లక్షల రూపాయలు , పీఎఫ్ లో టెక్నికల్ సమస్యలనూ పరిష్కరించాలని, గ్రాటివిటి అమలు చేయాలని ఎమ్మెల్యేకి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో బీడీ కార్మికులు ప్రేమయ్య, డేవిడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న కార్మిక నాయకులు

రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలి

అమరచింత డిసెంబరు 05 ప్రభాతవార్త : రైతులు తమ వ్యవసాయ భూమిలో భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని అమరచింత మండల వ్యవసాయ అధికారి, అరవిందు రైతులను కోరారు. గురువారం అమరచింత మండలంలోని నందిమల్ల గ్రామ రైతు వేదిక ప్రపంచ మట్టి దినోత్సవ సందర్భంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు సేంద్రియ ఎరువుల ద్వారా పంటలు పండించుకోవాలని అలాగే రైతులు తమ పొలాలలో ఉన్న మట్టిని ఎలా పరీక్షలు చేయించుకోవాలో రైతులు ఎరువులను ఎలా వాడాలో రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తమ వ్యవసాయ పొలంలో కాలుష్యం అరికట్టడానికి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మల్లేష్ ,హరిత ,శివకుమార్ రైతులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల పై వ్యవసాయ అధికారులు అవగాహన

అయ్యప్ప స్వాములకు మినరల్ వాటర్ మిషన్ వితరణ

అమరచింత డిసెంబరు 5 ప్రభాతవార్త : అమరచింత మున్సిపల్ కేంద్రంలోని శ్రీ హరి హర అయ్యప్ప స్వామి దేవాలయంలో 41 రోజులు కఠోర దీక్షలతో అయ్యప్ప మాలలు ధరించిన అయ్యప్ప స్వాములకు గురువారం సూర్యచంద్ర పౌండేషన్ నిర్వాహకుడు దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి మినరల్ వాటర్ మిషన్ ను అయ్యప్ప స్వాములకు అందజేశారు. ఈ సందర్భంగా దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి మాలలు ధరించిన భక్తులకు సూర్య చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలలు ధరించిన స్వాములకు మంచినీటి దాహార్తిని తీర్చడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దుబాయ్ నారాయణరెడ్డి ,క్యామ భాస్కర్, రవికాంత్ ,మేడం కృష్ణయ్య, తోకలి రమేష్ ,ముదిరాజు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

అయ్యా మాకు దారి ఇవ్వండి హాస్పిటల్ కు వెళ్ళాలి

బీజేపీ నాయకుల రోడ్‌షోలో ఓ మహిళా ఆవేదన

కొత్తకోట డిసెంబరు 5 ప్రభాతవార్త : అయ్యా మా బిడ్డకు ఆరోగ్యం బాలేదు బస్సుల ఏడుస్తుంది జర మాకు దారి ఇవ్వండి అని ఓ మహిళా బీజేపీ నాయకులతో మోరపెట్టుకుంది. కొత్తకోట పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది అభివృద్ధిని బీజేపీ ఎండాకడుతు రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షో నిర్వహించగా నాలుగువైపులా వాహనలు భారీగా నిలిచాయి. ఆత్మకూరు నుండి వనపర్తి వెళ్లే ఆర్టీసీ బస్సులో ఓ మహిళా కూతురుకు బాలేదని వనపర్తి హాస్పిటల్‌కు బయలుదేరింది. కొత్తకోటలో చౌరస్తాలో రోడ్ నిర్వహించగా వాహనాలు నిలిచిపోయాయి. తమ కూతురు పరిస్థితిని చుసిన ఆ తల్లి రోడ్ షోలో ప్రసంగిస్తున్న నాయకుల దగ్గరకు వచ్చి అయ్యా మా కూతురుకు ఆరోగ్యం బాలేదు హాస్పిటల్ కు వెళ్తున్నాం మాకు దారి ఇవ్వండి అని మోరపెట్టకుంది. పోలీసులు చేరుకొని మీటింగ్ పూర్తి అయింది మీరు వెళ్లి బస్సులో కూర్చోండి అని ఆమెను సర్దిచెప్పి పంపారు. దింతో బీజేపీ నాయకులు రోడ్ షో కార్యక్రమాన్ని పూర్తి వాహనాల రాకపోకలు కొనసాగించారు. ఇలాంటి పబ్లిక్ మీటింగ్ లు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పెట్టుకోవాలని పలువురు సనుగుకున్నారు.

బీజేపీ నాయకులతో ఆవేదనను చెప్పుకుంటున్న మహిళా

హిందూ ఆలయాలపై దాడులను వెంటనే ఆపాలి

పెబ్బేరు హిందూ జాగృతం ఆధ్వర్యంలో ర్యాలీ,నిరసన

పెబ్బేరు డిసెంబరు 5 ప్రభాతవార్త : పెబ్బేర్ పట్టణంలోని హిందూ జాగృతం ,పట్టణంలోనీ వివిధ ఆలయాల కమిటీలు, యువకుల ఆధ్వర్యంలో బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ దేవాలయ చిన్మయ్ కృష్ణదాస్ ను అరెస్టు చేసి, హిందూ ఆలయాలపై దాడులను ఖండిస్తూ వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రంలో బంగ్లాదేశ్ ప్రధాని చిత్రపటానికి చెప్పులదండ వేసి స్థానిక సుభాష్ చంద్రబోస్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బంగ్లాదేశ్ కు వ్యతిరేకంగా నిరసనలు చేశారు. అనంతరం స్థానిక సుభాష్ చంద్రబోస్ దగ్గర బంగ్లాదేశ్ ప్రధాని చిత్రపటానికి నిప్పు పెట్టి చౌరస్తాలో నిరసన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘం నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో జరుగుతున్న అరెస్టులు దాడులు ఆపాల ని, ఇలాగే కొనసాగితే బంగ్లాదేశ్ అనే దేశం లేకుండా చేస్తామని హిందూ సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు హిందూ జాగృతం సభ్యులు పాల్గొన్నారు.

దాడులకు నిరసన తెలుపుతున్న హిందూ జాగృతం

పాఠశాల సమయానికి బస్సులు నడపండి : ఏఐవైఎఫ్

అమరచింత డిసెంబరు 5 ప్రభాతవార్త : విద్యార్థులకు పాఠశాల సమయానికి ఆర్టీసీ అధికారులు సమయానికి బస్సులు నడపాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి.కుతుబ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండలంలోని కొంకనివాని పల్లి గ్రామంలో ఆయన విద్యార్థులకు సరిపడా బస్సులు లేవని ఆందోళన చేపట్టారు. గ్రామం నుండి దాదాపు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు వందలాది మంది విద్యార్థులు ప్రతిరోజు వెళ్తుంటారని ఉదయం 8 గంటలకు ఒక బస్సు తర్వాత 10 గంటలకు ఇంకో బస్సు మాత్రమే మరికల్, ఆత్మకూరు రోడ్లలో నడుస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల సమయాల్లో బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

విద్యార్థినీలతో కలిసి భోజనం చేసిన మున్సిపల్ చైర్మన్

వనపర్తి టౌన్ డిసెంబరు 5 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం మున్సిపల్ చైర్మన్ పుట్ట పాకల మహేష్ మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించి విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. భోజన పథకం గురించి విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. చాలా నాణ్యతతో రుచికరంగా ప్రతి రోజు ఇలాంటి భోజనం మాకు అందిస్తున్నారనీ తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి విద్యార్థినిలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారని అన్నారు. ఎలాంటి కలుషితఆహారం లేకుండా పోష్టికాహారం అందిస్తున్న వంట ఏజెన్సీవారికి అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవికి ఆయన కృతజ్ఞతలు తెలపారు. ఈ కార్య క్రమంలో స్థానిక కౌన్సిలర్ సత్యం, నక్క రాములు కాంగ్రెస్ నాయకులు శరవంద, వినోద్ పాల్గొన్నారు.

దేవరకద్రలో మారుమ్రోగిన శరణుఘోష

- హరివరాసనం...విశ్వమోహనం..
- ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ
- భక్తిశ్రద్ధలతో తన్మయం చెందిన అయ్యప్పస్వాములు

దేవరకద్ర,డిసెంబరు 5 ప్రభాతవార్త: దేవరకద్రలో గురువారం అయ్యప్పస్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ఈ అయ్యప్పస్వాముల పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.గురుస్వామి కరణంరాజుస్వామి ఆధ్వర ంలో ఈపూజను సాంప్రదాయరీతిలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారి ధర్మశాస్త్రను వివిధ రకాల పూలతో అలంకరించి ఈ పూజకు శ్రీకారం చుట్టారు. అనంతరం 18 పడిమెట్లను కూడ వివిద రకాల పూలతో పాటు పండ్లతో అలంకరించి ఈ పూజను అషేశ భక్తజనావళి తిలకిస్తుండగా,అయ్యప్పభక్తుల హరి నామశ్చరణల మద్య నిర్వహించారు.

అభిషేకప్రియుడికి అభిషేకాలు..

అయ్యప్పస్వామిపూజలో తేనె,పెరుగు, పంచామృతం,కుంకుమ,పసుపు,చక్కెర,పాలు ఈ విదంగా వివిద వస్తువులతో అభిషేకప్రియుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. దీంతో శరణుఘోషతో దేవాలయం పూజా ప్రాంతం మారుమోగిపోయింది. భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. స్వామి వారి దైవగీతాలు అలపిస్తూ అయ్యప్పస్వాములు పూజలో లీనమై తన్మయ ం చెందారు. పూజా మండపాన్ని శోభాయమానంగా అలంకరించారు. దీంతో భక్తులు ఆధ్యాత్మిక ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుభూతిని పొందారు.పట్టణ ప్రజలు,ప్రజాప్రతినిధులు తదితరులు అధికసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా అయ్యప్పస్వాముల శోభాయాత్ర..

దేవరకద్రలో గురువారం అయ్యప్పస్వాముల భోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది అయ్యప్పస్వాములు ఈ శోభాయాత్రను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ శోభాయాత్రను కన్నుల పండువలా నిర్వహించారు.ఆ యాత్ర వెళ్ళే మార్గంలో నిండుకుండ నీళ్ళు చల్లి పట్టణ ప్రజలు యాత్రకు ఘనస్వాగతం పలికారు.అయ్యప్పస్వాములపై పూలు చల్లారు. పట్టణపురవీధుల గూండా ఈ యాత్రను నిర్వహించారు.

దేవరకద్రలో అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహిస్తున్న స్వాములు

రాష్ట్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి

- సీజీపీఏను కొనసాగించాలి ; ఇంటర్నల్ మార్క్స్‌ను యథాతతంగా ఉంచాలి : ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూధన్

భూత్పూర్,డిసెంబరు5,ప్రభాతవార్త : విద్యా వ్యవస్థలో వివక్షకు తావులేకుండా జాతీయ విద్యా విధానాన్ని(నేష్నల్ ఎడ్యుకేషనల్ పాలసీ-నెప్)కొనసాగించాలని తెలంగాణ రిక్లైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా)రాష్ట్రఅధ్యక్షుడు మధుసూధన్ అన్నారు. ఈ ఏడాది నుంచి పాఠశాల స్థాయిలో ఎస్సెస్సీలో ఇంటర్నల్ మార్కులను అమలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చుకోవాలని ,పబ్లిక్ పరీక్షల్లో 100శాతం మార్కులకు పరీక్షలు నిర్వహించాలన్న ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోమధు సూధన్ కోరారు.మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన జ్ఞానభారతి హైస్కూల్‌లో ఏర్పాటైన పీఎస్టీల ప్రత్యేక సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మధుసూధన్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం అమలు వల్ల ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలకు ఒకే విధానం అమలౌతుందని పేర్కొన్నారు.జాతీయ విద్యా విధానం కోసం ట్రస్మా ప్రభుత్వం వత్తిడి తెస్తుందని అన్నారు.ఇంటర్నల్ మార్క్లను ఎత్తివేయాలని ప్రభుత్వం జీఓ జారీ చేసిందని,దీని వల్ల టెన్త్ విద్యార్థుల్లో అయోమయ పరిస్థితి ఏర్పడిందని,ప్రభుత్వం విద్యార్థుల సాధక బాదకాలను దృష్టిలో ఉంచుకుని ఇంటర్నల్ మార్కుల అంశాన్ని మరోసారి పునరాలో చించాలని కోరారు.సీజీపీఏ ను కొనసాగించడం వల్ల కార్పొరేట్ స్కూల్స్‌కు మేలు జరుగు తుందని,తక్కువ ఫీజులతో ఎక్కువ విద్యా భోదన నిర్వహించే బడ్జెట్ పాఠశాలల పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారే ప్రమాదముందని అన్నారు.రాబోయే ట్రస్మా రాష్ట్రఎన్నికలకు జిల్లా బాధ్యులు,పీఎస్టీలు,ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు సిద్దంగా ఉండాలని కోరారు.ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్‌రెడ్డి,ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్,పట్టణ అధ్యక్షుడు వంశీమోహన్‌రెడ్డి,జడ్జర్లశాఖ అధ్యక్షుడు నరేందర్ తదితరులు ప్రసంగించగా,జిల్లాలోని పలు పాఠశాలల ట్రస్మా సభ్యులుపాల్గొన్నారు.

కిరణ్మయికి సన్మానం : జాతీయ స్థాయిలో విద్యా రంగం ద్వారా విశిష్ట సేవలందించి సేవా రత్న అవార్డునుపొందిన జ్ఞాన భారతీ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్మయిని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూధన్‌తో పాటు జిల్లా వివిధ పాఠశాలల ట్రస్మా సభ్యులు శాలువలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

సేవా రత్న అవార్డు పొందిన కిరణ్మయిని సన్మానిస్తున్న ట్రస్మా రాష్ట్ర,జిల్లా సభ్యులు

ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తుంది

జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి ప్రతినిధి డిసెంబరు 5 ప్రభాతవార్త : విద్యార్థులు వ్యాయామం, క్రీడలను దినచర్యలో భాగంగా సాధన చేయాలనీ,ప్రభుత్వం విద్యతో పాటు క్రీడాలకు ప్రాధాన్యతనిస్తుందని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు . గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ వసతి గృహ విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడోత్సవాలను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ స్థానిక ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడాప్రాంగణంలో జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని,వసతిగృహ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు మెస్ ఛార్జిలను, కాస్మెటిక్ ఛార్జిలను 40 శాతం పెంచిందన్నారు. క్రీడాలు ఆడడం ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. వసతి గృహ అంతర్గత క్రీడా పోటీలలోనే కాకుండా ప్రభుత్వం, అసోసియేషన్ లు నిర్వహించనున్న మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొనాలని సూచించారు. దీనికొరకు సి.యం. కప్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వనపర్తి జిల్లా లోని వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోటీలలో బీసీ వసతి గృహల జిల్లా ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ పాఠశాల, కళాశాలలకు చెందిన 320 మంది విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పరుగు పందెం క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. విద్యార్థులు చురుగ్గా ఉండటానికి మంచి ఆహారం తో పాటు ప్రతిరోజూ వ్యాయామం అవసరమని, మంచి ఆహారం కొరకు అన్ని వసతి గృహాల్లో విద్యార్థుల ద్వారా మెస్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, నాణ్యమైన భోజనం కొరకు ఈ కమిటీ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల శాఖ జిల్లా అధికారి సుబ్బారెడ్డి,క్రీడల,యువజన శాఖ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, డీపీఆర్వో సీతారాం, పీడీ శ్రీకాంత్, పిఈటీలు వసతి గృహల వార్డెన్లు, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

పురపాలక సిబ్బందికి తపాలా భీమా అందజేత

ఆత్మకూరు డిసెంబరు 5 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా గురువారం రోజు ఆత్మకూర్ మున్సిపల్ పురపాలక సిబ్బందికి మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ శశిధర్ తదితరులు ఘనంగా సన్మానించి వ్యక్తిగత భీమా కింద తపాలాభీమా బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ పురపాలక శాఖలో పనిచేస్తున్న 36 మంది పురపాలక సిబ్బందికి సమగ్ర రక్ష ప్లాన్ కేంద్ర ప్రభుత్వం పథకం ద్వారా ఒక్కొక్కరికి బీమా పథకం వర్తింపజేసే విధంగా సొంత నిధులతో ప్రీమియం డబ్బులను చెల్లించినట్లుగా ఆమె పేర్కొన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పట్టణంలోని ప్రధాన వీధులలో మురుగు కాలువలు శుభ్రం చేయడమే కాకుండా రోడ్డుకి ఇరువైపులా బ్లీచింగ్ పౌడర్ చెల్లి ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నట్లుగా ఆమె తెలిపారు అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ సిబ్బందికి పిపిఈ కిట్లను అందజేసి పాలకవర్గం తరపున పురపాలక సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ అధ్యక్షత వహించగా ,వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,మున్సిపల్ కౌన్సిలర్లు అశ్విని ,కుమార్ ,జయమ్మ ,తగుసుం బేగం ,మాజీ వార్డు సభ్యులు కొత్తబోయే శేఖర్, గడ్డమీది శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందిని సన్మానించి ప్రమాదా భీమా బాండ్లను అందజేసిన దృశ్యం

భూత్పూర్‌లో నేటి నుంచి గ్రామదేవతల మహోత్సవాలు

భూత్పూర్,డిసెంబరు 5,ప్రభాతవార్త : భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఈ నెల 6నుంచి 8వరకు మూడ్రోజుల పాటు గ్రామదేవతల ప్రతిష్టాపనలు,ధ్వజస్తంభ ప్రతిష్టాపనలు, బోనాలోత్సవాలు జరుగుతున్నాయి. భూత్పూర్ పట్టణవాసులంతా ఏకమై గ్రామదేవతల ప్రతిష్టాపనలకు,ధ్వజస్తంభ ప్రతిస్థాపనలు,బోనాలు,బొడ్రాయి పండుగ నిర్వహించేందుకు,బోనాలు నిర్వహించేందుకు భారీ సన్నాహాలు చేస్తున్నారు.పార్టీలకతీతంగా అన్ని పార్టీల నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులతో కలిసి ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఆరో తేది శుక్రవారం ఉదయం ఏడున్నర గంటలకు శ్రీమహాగణపతిప్రార్థన,మంగళాచరణ,శాకునాధిమంత్ర పఠనం,ఆగ్రోదక గంగా పూజా మృత్యం గ్రహణ మహాపూజ,గ్రామోత్సవం(ఊరేగింపు) ఉంటుంది.ఇదేరోజు సాయంత్రం 5గంటలకు అవాహిత మండపం,దేవతారాధన,కుంకుమార్చన.మూడువేల పసుపు కొమ్ములు,గాజులతో సుహాసినీ పూజ'చండీ హోమం'యంత్రార్చన,మూలమంత్ర జపం, దేవతామూర్తులకు పంచామృత పంచ పల్లవాసం పంచోపచార పూజ తీర్థప్రసాద వితరణ ఉంటుందని నిర్వహకులు సత్తూర్ అశోక్‌గౌడ్,గొడుగు వెంకటరాజులు తెలిపారు.

7వ తేది శనివారం అవాహిత మండప దేవతారాధన,నవగ్రహ అష్టదిక్పాలకశ్రీరుద్రమన్యుసూక్త,నారాయణసూక్తయుక్త మహామృత్యుంజయ సహిత అయుష్య హోమం,శ్రీదేవి మూల మంత్ర హోమాలు,దేవతామూర్తులకు మంగళ ద్రవ్య సుగంధలేపన మంగళ స్నాన అభిషేకరంఅష్టనిధోపచారపూజ 'ధాన్యాధివాసం'మహామంగళ హారతి తీర్థప్రసాదవితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.సాయంత్రం మండప దేవతాపూజా సహస్ర నామ పారాయణాలు,సంపాదాజ్య అధివాసాంగ హోమాలు,మూలమం త్రహోమం,దేవతామూర్తులకుఘృతాధివాసం,వస్త్రాధివాసం,ఫలపుష్పాధివాసం,దూపదీపాధివాసం,దేవతాకళాన్యాసాలు,రాజోపచారాలతో పాటు మహామంగళారతి తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలుంటాయి.

భూత్పూర్ పట్టణంలో నూతనంగా నిర్మించిన గ్రామదేవత పోచమ్మ దేవాలయం

డయాలసిస్ కేంద్రం కోసం ఎమ్మెల్యేకు వినతి

మక్తల్,డిసెంబరు5 ప్రభాతవార్త:నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలో తక్షణమే డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో ప్రస్తుతం దాదాపు 70మందికి పైగా కిడ్నీబాధితులు ఉన్నారని,వీరు డయాలసిస్ చికిత్సకోసం మహబూబ్‌నగర్ పట్టణానికి వెళ్లి వచ్చేందుకు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ అన్నారు.ఈవిషయమై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వెంకటేష్, శ్రీహరి, తేజ వర్ధన్, రమేష్, సురేష్, మల్లేష్, టేకులపల్లి అంజనేయులు, మహేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ

మక్తల్,డిసెంబరు 5 ప్రభాతవార్త: మక్తల్ మండలంలోని ఉప్పర్ పల్లి గ్రామానికి చెందిన తిప్పారెడ్డి, రామచంద్రరెడ్డిల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు శ్రీకాంత్‌రెడ్డి,నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డిలు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు 60 వేల విలువైన కంప్యూటర్, టివిలను అందచేశారు. విద్యార్థులు చిన్నప్పటినుండే కంప్యూటర్ పట్ల అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో తమవంతు సహాయంగా కంప్యూటర్ అందజేసినట్లు దాతలు తెలిపారు. అనంతరం దాతలను ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలచైర్మన్ శివమ్మ,ఉపాధ్యాయులు పావని,జగదీష్,గ్రామస్తులు దామోదర్‌రెడ్డి, లింగారెడ్డి, రవితేజ, గోవర్ధన్ పాల్గొన్నారు.

విజయవంతమైన పశు వైద్య శిబిరం

కోయిలకొండ, డిసెంబరు 5 ప్రభాతవార్త: మండల పరిధిలోని తిరుమల పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన పశు వైద్య శిబిరం విజయవంతం అయిందని మండల పశువైద్యాధికారులు డాక్టర్ జీసన్ అలీ తెలిపారు. పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించడం జరిగిందన్నారు. పశు వైద్య శిబిరానికి వచ్చిన 43 దూడలకు నట్టల నివారణ మందులను తాపడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉచితంగా నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జి సన్ అలీ రైతులకు సూచించారు. ప్రస్తుత సీజన్లో పశువులకు వ్యాధులు ప్రబలకుండా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, పశు వైద్య సిబ్బంది ప్రశాంత్, శ్యాముద్దీన్, గోపాలమిత్ర సూపర్వైజర్ వాసుదేవ్, గోపాల మిత్రులు బి. వెంకట్ నారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

రూ.2050ధర పలికిన హంసధాన్యం

దేవరకద్ర,డిసెంబరు 5 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు గురువారం రైతులు 15 కింటాళ్ళ హంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2050 ధర పలికింది.అతి తక్కువగా కూడ అంతే ధర పలికింది.అలాగే 115 కింటాళ్ళ ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్ ధాన్యానికి రూ.2682 ధర పలికింది.అలాగే అతి తక్కువగా రూ.2332 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

పాలెంలో ప్రజా పాలన ఉత్సవాలు

**కొత్తకోట డిసెంబరు5 ప్రభా

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భరద్వాజ్‌గౌడ్

బిజినపల్లి, డిసెంబరు 5 ప్రభాతవార్త: జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా భరద్వాజ్ గౌడ్ ఎన్నిక కావడం పట్ల మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అభినందనలు తెలిపారు. వెలుగొండ గ్రామానికి చెందిన భరద్వాజ్ గౌడ్ గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం నిర్విరామ కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఆన్లైన్ ద్వారా యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఓటింగ్ నిర్వహించారు. జిల్లా యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో 1960ఓట్లతో గెలుపొంది భరద్వాజ్ గౌడ్ ఎన్నిక కావడం పట్ల అభినందించారు. యువతకు ప్రేరణ కలిగిస్తూ క్షేత్రస్థాయిలో యూత్ కాంగ్రెస్ పటిష్టపరిచి కాంగ్రెస్ పార్టీలో యువతను భాగస్వామ్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచిన భరద్వాజ్ గౌడ్ కృషిని గుర్తిస్తూ ఆన్లైన్ ఎన్నికల్లో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర జాతీయ స్థాయిలో తన గుర్తింపు లభించిందని, అన్నివేళలా అండగా నిలిచిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఎప్పటికి రుణపడి ఉంటాను అన్నారు. ఈ ఎన్నికల సహకరించిన డాక్టర్ రాజేష్ రెడ్డి, దామోదర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులకు, జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా వ్యవసాయ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

నారాయణపేట టౌన్, డిసెంబరు5 ప్రభాతవార్త: సర్కారు రైతు పండగలు, ప్రజా పాలన ఉత్సవాల్లో రైతులు అప్పులు మాఫీగాక రైతులు బ్యాంకుల చుట్టూ ,వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతా ఉంటే సర్కారు మాత్రం అందరికీ మాఫీ చేసినామని రైతు పండుగలు ,ప్రజా పాలన ఉత్సవాల్లో ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి విమర్శించారు. గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడారు 40 వేల కోట్లు రైతు రుణమాఫీకి అవసరం ఉండగా అనేక షరతులు, నిబంధనలతో రైతు రుణ మాఫీ పొందకుండా కేవలం 20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. సగం మందికి మాత్రమే మాఫీ అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేసి రైతును రుణ విముక్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మేరకు రైతు భరోసా 15 వేలు వెంటనే రైతు ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ చేసేవరకు సిపిఎం పార్టీ ప్రభుత్వం పైన పోరాడుతుందని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్ రామ్, మాట్లాడారు రైతే రాజులు చేస్తామన్న వారు అధికారం పీఠం ఎక్కిన తర్వాత రైతు సమస్యను పట్టించుకోవడంలేదని విమర్శించారు. అనంతరం రైతు రుణమాఫీ చేయలని వినతి పత్రం జిల్లావ్యవసాయ అధికారి అజయ్‌కుమార్‌కు అందజేశారు. సిపిఎం నాయకులు మహేష్ కుమార్‌గౌడ్, దస్తప్ప, కాశప్ప, మహేష్, బాలరాజ్‌గౌడ్, సుదర్శన్ వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

రాజోలిలో దేవరకద్ర ఎమ్మెల్యే పూజలు

దేవరకద్ర, డిసెంబరు 5 ప్రభాతవార్త: కౌకుంట్ల మండలం రాజోలిలో గురువారం జరిగిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభం, నవగ్రహాలు, బొడ్రాయి ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. గత రెండు రోజులుగా రాజోలిలో ఆంజనేయస్వామి దేవాలయంలో పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ గ్రామానికి వెళ్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో జరుగు పలు పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిలిరెడ్డి, కిషన్‌రావు లతోపాటు కార్యక్రమం నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అధికారి

మూసాపేట్, డిసెంబరు 5 ప్రభాతవార్త: మండలంలోని చక్రాపూర్ ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను, వంటగది ఇతర పాఠశాల లో జరిగే వినూత్న కార్యక్రమాలు పాఠశాల లైబ్రరీ పనితీరును విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల గార్డెన్ పరిశీలించారు ఏం ఏం ఓ శ్రీనివాస్ పాఠశాలకు ఉపాధ్యాయుల పనితీరును అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు విద్యాలత మాధవి, నారాయణ, మోహన్ బాబు, సురేష్ ఉన్నారు.

ఆడపిల్లలు వేధింపులకు గురైతే ధైర్యంగా షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి

నారాయణపేట టౌన్, డిసెంబరు 5 ప్రభాతవార్త: ఆడపిల్లలు వేధింపులకు గురైతే ధైర్యంగా షిటీం పోలీసులకు సమాచారం ఇవ్వాలని షీటీం పోలీసులు బాలరాజు అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని వైదిక్ పాఠశాలలో షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్‌టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్‌మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ కామెంట్స్, రాంగ్ కాల్స్ రాంగ్ మెసేజెస్ మొదలగు సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షిటీం పోలీసులుబాలరాజు మాట్లాడుతూ మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం నెంబర్ 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచడం షీటీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్‌సంబంధించిన మహిళలకు విద్యార్థులకుభరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని బాధిత మహిళలు భరోసా సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీటీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు ఉపాధ్యాయులు, భరోసా సెంటర్ దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాకు గోల్డ్‌మెడల్ తేవడం గర్వ కారణం

నారాయణపేట టౌన్, డిసెంబరు 5 ప్రభాతవార్త : బెంగుళూరులో జరిగిన ఆల్ ఇండియా లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో ఐజిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, నారాయణపేట అడిషనల్ ఎస్పీ ఎం.డి. రియాజ్ సాధించిన విజయానికి గురువారం నారాయణపేట రెడ్ క్రాస్ సొసైటీ టీమ్, మీడియా మిత్రులుపోలీస్ హెడ్ కోటర్స్‌లో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా నుండి నేషనల్ లెవెల్‌లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించడం జిల్లాకు మంచి పేరు తీసుకురావడం మాకు గర్వకారణమని తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.

నేల కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు అందిద్దాం

వెల్దండ, డిసెంబరు 5 ప్రభాతవార్త : నేల కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన స్థిరమైన సజీవనరుగా అందించడం మన అందరి బాధ్యత అని మండల వ్యవసాయ అధికారిని శోభారాణి అన్నారు. వెల్దండ మండల కేంద్రంతో పాటు అన్ని రైతు వేధికలలో గురువారం ప్రపంచ మృతిక నేల భూమి దినోత్సవాన్ని పురస్కరించుకొనిమండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని శోభారాణి మాట్లాడుతూ విపరీతమైన రసాయన ఎరువులు, పురుగు మందులు, ఇతర రసాయన ఉత్పాదకాల వాడకంతో నేల స్వభావమే మారిపోతోంది. తెలంగాణలో 22 రకాల నేలలు ఉన్నాయని నల్ల, ఎర్ర, ఇసుక నేలల్లోనే అనేక రకాలు నిలువ సామర్థం, పోషకాల లభ్యత నేల స్వభావం బట్టి ఉంటుందన్నారు. మన రాష్ట్రంలో అక్కడక్కడచౌడు భూములు ఉన్నాయి, వాటిని కూడా సాగులోకి తేగలమని, మన నేలల్లో సేంద్రియ కర్బనం తక్కువగా దీనిని సరిచేయడానికి పచ్చిరొట్ట జీలుగ, జానుము. పిల్లి పెసర ఎరువులు వాడాలి. మన నేలల్లో సూక్ష్మపోషకాల లోపాలు కూడా ఉన్నాయని, వేసవి కాలంలో భూమిని వాలుకు అడ్డంగా దున్నుకోవడం వలన భూమి కోతకు గురి కాకుండా ఉంటుంది. సారవంతమైన కర్బన పదర్థాలు కొట్టుక పోకుండా నత్రజని వాడకాన్ని సగానికి తగ్గించవచ్చాన్నారు. దీని వలన ఖర్చు తగ్గడమేకాక నేలను పరిరక్షించవచ్చని, ఒక ఇంచు నేల ఏర్పడడానికి వందల సంవత్సరాలు పడుతుంది. 60 శాతం బోరుబావులు చాలా లోతు నుండి నీళ్ళుతోడడం వల్లలవణాలు పైకి వచ్చి నేలపై పొరగ ఏర్పడి దిగుబడులు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

ప్రజా విజయోత్సవాల్లో చేనేత కార్మికులకు అవగాహన

నారాయణపేట టౌన్, డిసెంబరు 5 ప్రభాతవార్త : డిఆర్ డిఏ, నైపుణ్య కేంద్రంలో గురువారం చేనేత కార్మికులతో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఏడి రాజేష్ బాబు, అభివృద్ధి అధికారి లావణ్య మాట్లాడుతూ ఇప్పటివరకు చేనేత కార్మికులకు ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు సహాయ సంచాలకులు, చేనేత జావళి శాఖ నారాయణపేట తెలియజేసారు. ఇట్టి కార్యక్రమానికీ చేనేత సహకారా సంఘాల అధ్యక్షులు, మాస్టర్ వీవర్స్, చేనేత కార్మికులు, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, డైరెక్టర్, జన్ను, ఆంజనేయులు, అద్యక్షులు, చేనేత సహకార సంఘం, చిన్న జాత్రం, రమేష్ కళ్యాణ్, గోపి కృష్ణ, ఎ.డి.ఓ, మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

దామరగిద్ద మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడికి సన్మానం

నారాయణపేట టౌన్, డిసెంబరు 5 ప్రభాతవార్త : దామరగిద్ద మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులుగా ఎంపికైన సందర్భంగా కంసాన్ పల్లి మంగు శీనును గురువారం హైదరాబాద్ లో నారాయణ పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి నివాసంలో అభినంధించి శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. అనంతరం అయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన, పార్టీని నమ్ముకున్న వ్యక్తులకు మునుముందు మంచిరోజులు ఉంటాయన్నారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు తెలియజేస్తూ అర్హులకు అందజేయాలన్నారు.

ప్రజలకు చేరువ అయ్యేలా పోలీస్ విధులు నిర్వహించాలి

నూతన సాంకేతిక వ్యవస్థపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

మాగనూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని వార్షిక తనిఖీల్లో భాగంగా మాగనూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు నిర్వహించాలని తెలిపారు. గురువారం ఉదయం వార్షిక తనిఖీల్లో భాగంగా మాగనూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి ఇచ్చిన కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ నిర్వహించారు. వారికి ఇచ్చిన కిట్ ఆర్టికల్స్ అన్ని నీట్‌గా క్రమ పద్ధతిలో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5శీ విధానాన్ని పాటిస్తూ ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు,

పోలీస్ స్టేషన్ తనిఖీ చేస్తున్న దృశ్యం

ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూపోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగాగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూవిధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ గారు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ చంద్రశేఖర్, ఎస్సైఅశోక్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

మూసాపేట్, డిసెంబరు 5 ప్రభాతవార్త: మండల కేంద్రము రైతు వేదికలో లో ఏర్పాటుచేసిన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి లబ్ధిదారుల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెళ్లి జరిగిన నెలలోపలనే కల్యాణలక్ష్మి చెక్కులు వస్తున్నాయని అన్నారు. ఈ రోజే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టారు గ్రామ నాయకులు గ్రామంలో లబ్ధిదారులను ఎంచుకొని ఇల్లులేని వారికి త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సన్నరకం వడ్లు పండిస్తే రూ.500 బోనస్ అందజేస్తామని ధాన్యం అమ్మిన మూడు రోజులకే రైతు అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సరం గడుస్తున అహర్నిశలు రాష్ట్రం రైతులు, మహిళలు, యువత అనేక రకాలుగా నిరంతరం రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం పాలమూరు జిల్లాను రాష్ట్రంలోనే గొప్పగా అభివృద్ధి చెందే విధంగా అందరూ సహకరించాలని నేనుఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి 365రోజులలో దాదాపు 300 రోజులు ప్రజలతోనే ప్రజల సమస్యలను తెలుసు కుంటూ ప్రజలకు సమస్యలు తీరుస్తూ నియోజకవర్గ అభివృద్ధి పరిచే దిశగా

కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

నియోజకవర్గానికి అవసరమైనది బడ్జెట్ డబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరడం జరిగింది అన్నారు. దేవరకద్ర నుండి మూసాపేట దేవరకద్ర కొన్ని గ్రామాలలో నీటి సమస్య ఉన్నందున రైతులకు వ్యవసాయానికి నీరందించే దిశగా లిఫ్టు ఏర్పాటు చేసినేను అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వినోద్ కుమార్, ఆర్ఐలు, రవికుమార్, అరుణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సూదిరెడ్డి లక్ష్మికాంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి బాలనరసింహులు, మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, జానంపేట కృష్ణయ్య, సుధాకర్, చక్రాపూర్ లక్ష్మినారాయణ, నిజలాపూర్ రామచంద్రయ్య, సీజి గోవర్ధన్, కల్యాణలక్ష్మి, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాడి పాశువులలో ఉత్పాదకత పెంచాలి

■ అదనపు కలెక్టర్ దేవ సహాయం

ఊర్కొండ, డిసెంబరు 5 ప్రభాతవార్త: పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం, పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్, పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ, విజయ డెయిరీ ద్వారా మండలంలోని ఇప్పపాడ్, జకినాలపల్లి, గుండగుంటపల్లి, బొమ్మరాశిపల్లి గ్రామాలలో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల కు విచ్చేసి రైతులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)దేవ సహాయం మాట్లాడుతూ ఈ శిబిరాల్లో ఎదకు రాని పశువులకు, చూడి నిలవని పశువులకు, గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు, దీర్ఘకాల వ్యాధులు ఉన్న పశువులకు, శస్త్ర చికిత్సలు అవసరమైన పశువులకు నివుణులైన వైద్యులు చేస్తారని తెలిపారు. నాగర్‌కర్నూలు పాడి పశువుల పెంపకం, గొర్రెల పెంపకంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. రైతులకు సరైన మెలకువలు, యాజమాన్య పద్ధతులలో శిక్షణ ఇచ్చినట్లయితే పశువుల ఉత్పాదకత పెంచవచ్చన్నారు. ప్రభుత్వ పథకాలయిన ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పశుగ్రసాలు సాగు, పశువుల షెడ్లు, గొర్రెల షెడ్లు నిర్మించుకునే అవకాశం ఉంటుందని, అవసరమైన వాళ్ళు ఎంపీడీఓను సంప్రదించవచ్చు. పశువులకు, గొర్రెలకు అవసరమైన అన్ని టీకాలు పశువైద్యశాలలలో అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ జిల్లాలో జరుగున్న పశువైద్య శిబిరాలకు సంబంధించి రాబోయే రోజులలో తీసుకోవాల్సిన చర్యలపై ఒక నివేధిక

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఇవ్వాలని యూనివర్సిటీ అధికారులను ఆదేశించారు. జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా.జీవీ రమేష్ మాట్లాడుతూ పశువైద్య శిబిరాలకు రైతుల నుండి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. ప్రతిరోజూ గ్రామాలలో చికిత్సలతో వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాల్లో 366 పశువులకు గర్భకోస వ్యాధులకు చికిత్స, 96 పశువుల కు ఇతర అనారోగ్యాలకు చికిత్సలు, రక్త పరీక్షలు, పేడపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇంచార్జీ డా.వెంకటరమణ, డా కేసీఎస్‌రెడ్డి, విజయడైరీ డిడి ధనరాజ్, డా పద్మజ, డా.సురేఖ, డా. లక్ష్మి, డా.రాజేష్, నాగరాజ్, శివ, సంతోష్, ప్రవీణ్, పల్లవి, సుష్మా, అశోక్ పశువైద్యకళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, విజయ డెయిరీ సిబ్బంది, అధ్యక్షులు పాల్గొన్నారు.

బోధనాభ్యసన సామాగ్రితోనే పాఠ్యాంశాలను బోధించాలి

మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి : నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రమేష్ కుమార్

తెలకపల్లి, డిసెంబరు5 ప్రభాతవార్త: ప్రతి ఉపాధ్యాయుడు విద్యా సంవత్సరంలో విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, దానికి ఉపకరించే బోధనాంశాలు, బోధన పద్ధతులు, వాటికి పట్టే సమయం, కావాల్సిన బోధనాభ్యసన సామగ్రి, మూల్యాంకనం తదితర అంశాల రూపకల్పను విధిగా చేసుకోని ప్రణాళికబద్ధంగా పాఠ్యాంశాల విద్యా బోధన కొనసాగించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి, చిన్న ముద్దునూరు ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతిగదిలో విద్యార్థుల విద్యాప్రమాణాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు అందించారు. అనంతరం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని నాగనూల్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికలవిద్యాలయాన్నిఆకస్మికంగా తనిఖీచేశారు. డార్మెంటరీ, స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్ తదితర వాటిని పరిశీ లించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన సన్న బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థులకోసం వండే కూరగాయలను డిఇఓ పరిశీలించారు. వండేందుకు సిద్ధంగాఉంచిన కూరగాయల నాణ్యతను పరిశీ

విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న డీఈఓ

లించారు. కోడిగుడ్లు బాగున్నాయో, చెడిపోయాయో అని తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికర మైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆహార పదార్థాలు, భోజనం వండేందుకు వినియోగించేపదార్థాలు కలుషితంకాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. స్టోర్ రూమ్‌లో సరుకులు, వాటిని కలుషితంకాకుండా జాగ్రత్తగా భద్రప ర్చాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులుపాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను కలిసిన

జిల్లా నూతన యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్

ఇటిక్యాల డిసెంబరు 5 ప్రభాతవార్త: నేషనల్ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడిగా ఆర్.తిరుమలేష్ ఎన్నికైన సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను అలాగే యూత్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన దీపక్ ప్రజ్ఞను యువజన కాంగ్రెస్ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ మరియు తాలుకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సంపత్ కుమార్ నూతనంగా యూత్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన దీపక్ ప్రజ్ఞను అలాగే జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తిరుమలేష్‌ను మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అభినందించి మిఠాయి తినిపించి అభినందించారు.

ఇదే సందర్భంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన దీపక్ ప్రజ్ఞను నూతనంగా గద్వాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తిరుమలేష్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే యూత్ కాంగ్రెస్ పార్టీకి జరిగిన ఎన్నికల్లో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తనయుడు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన దీపక్ ప్రజ్ఞను హైదరాబాదులోని ఆయన నివాసంలో గురువారం అల్లంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి. జోగులాంబ ఆలయ ధర్మకర్త సభ్యులు జోగుల సరస్వతి. మర్య

మునిరంగస్వామి దేవాలయ ధ్వజస్తంభానికి విరాళం

భూత్పూర్,డిసెంబర్ 5,ప్రభాతవార్త: భూత్పూర్‌లోని శ్రీమునిరంగస్వామి దేవాలయ స్తంభ పునర్నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చారు.భూత్పూర్ మండలం పాతమొల్గర గ్రామానికి చెందిన కెమల్లారెడ్డి,ఎశ్యాంసుందర్‌రెడ్డిలు మునిరంగస్వామి పట్ల తనకున్న భక్తిని చాటుకు నేందుకు తన వంతు సహాయంగా రు.లక్షా ఇరవై వేల చెక్కును గురువారం ఆలయ నిర్వహకులు బోరింగ్ నర్సింహులు,తుపుడ రత్నం,సత్తూర్ అశోక్‌గౌడ్‌లకు అందజేశారు.మూణ్నెళ్ల క్రితం భారీ వర్షాలకుభూత్పూర్‌లోని శ్రీమునిరంగస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న ధ్వజస్తంభం విరిగిపడిన సంగతి విధితమే.

తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న విజిలెన్స్ డిజిపి

అయిజ డిసెంబరు 5 ప్రభాతవార్త: మండల పరిధిలోని కిష్టాపురం గ్రామ సమీపంలోని వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీ గట్టు తిమ్మప్ప స్వామిని గురువారం రాష్ట్ర విజిలెన్స్ డిజిపి కొత్తకోట శ్రీనివాసరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. డీజీపీ శ్రీనివాసరెడ్డి ఇంటిదేవునిగా గట్టు తిమ్మప్ప స్వామి అని ప్రతి ఏటా స్వామివారి దర్శనార్థం వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఆర్డీఎస్ చైర్మన్ తనగల సీతారాం రెడ్డి ,శాంతినగర్ సిఐ టాటా బాబు, కిష్టాపురం పంచాయతీ కార్యదర్శి తులసి, మాజీ సర్పంచ్ సుంకన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

మల్దకల్‌లో కుంభాభిషేకం, ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట హోమాలు

మల్దకల్ డిసెంబరు 5 ప్రభాతవార్త: ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహాకుంభాభిషేకం, ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్టలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రాలయం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామి చేతులమీదుగా మహా కుంభాభిషేకం ప్రతిష్టలు నిర్వహించారు. శ్రీ సీతా రామ లక్ష్మణ ఆంజనేయ భీమా మధ్వా చార్యుల, ధ్వజస్తంభ కలశ ప్రతిష్టలు జరిగాయి. అనంతరం స్వామీజీ శ్రీ మూల రాముల సంస్థాన పూజ నిర్వహించి దశవిధ హారతులు సమర్పించారు. ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు భీమసేనచారి, రమేషాచారి, మధుసూదనా చారి,రామాచారి సోన్ని, వాసుదేవా చారి, ప్రద్యుమ్న, అజిత్, ప్రదీప్,ప్రసన్న, నరేష్,ప్రాణేష్,రవి ఆధ్వర్యంలో హోమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో శేషదాసుల వంశీయులు దీరేంద్రదాస్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ, ఈవో పురంధర్, పట్వారి అరవిందరావు, గట్టు తిమ్మప్ప, నందినీ ప్రకాష్ రావు,ప్రభాకర్, గడ్డం కృష్ణారెడ్డి, సీతారామరెడ్డి, రామచంద్రారెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రిలో ట్రాన్స్‌జెండర్ క్లినిక్ ప్రారంభం

గద్వాల డిసెంబరు 5 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో వికలాంగుల వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ట్రాన్స్‌జెండర్ క్లినిక్ ను జిల్లా సంక్షేమ అధికారి సునంద, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వినోద్ గురువారం ప్రారంభించడం జరిగింది. జిల్లాలోని ట్రాన్స్ జెండర్‌వ్యక్తుల కౌన్సిలింగ్,మానసిక ఆరోగ్యకరమైన సమస్యలు, వైద్యం అందించడానికి ప్రత్యేకమైన క్లినికల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపినారు. అలాగే అనారోగ్య సమస్యలు, లింగ ఆధారిత సేవలు, లైంగిక సంక్రమించే వ్యాధులకు చికిత్స , సామాజిక సేవ ఇతర క్లినికులు ల్యాబ్ సేవను అందుబాటులోకి రావడం జరుగుతుందని తెలిపారు. క్లినిక్ ప్రతి గురువారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, సిడిపిఓ వేంకటేశ్వరి, డీసీపీఓ నరసింహ,ప్రభుత్వ వైద్య ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్స్ మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతుల పట్ల హర్షం

◆ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్ కుమార్

వనపర్తి ప్రతినిధి డిసెంబరు 5 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలో 20 ఎకరాలలో నూతన కోర్టు కాంప్లెక్స్ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చెవ్వ మోహన్ కుమార్ యాదవ్ తెలిపారు. గురువారం కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అయన మాట్లాడుతూ న్యాయ నిర్మాణ ప్లాన్ కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 12 నూతన కోర్టు కాంప్లెక్స్ భవన నిర్మాణాలకు రూ. 972 కోట్లు మంజూరు చేసిందన్నారు. భవన నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 నిధులు ఇస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఫైనాన్షియల్ అనుమతులు నిధులు వెంటనే మంజూరు చేస్తే టెండర్లు పిలిచి ఈ భవనాలు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.ఈ విషయం పట్ల స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవ తీసుకొనిఒక అవకాశంగా మలుచుకొవాలన్నారు.ఈ భవన నిర్మాణాలకు సంబంధించి 2023, 24 సంవత్సరంలోనే జీఓ విడుదల చేయడం జరిగిందని, మళ్లీ ఫైనాన్స్ ఇయర్ దాటితే నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉందన్నారు. భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదరరాజనర్సింహ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు అని తెలిపారు. నిధుల మంజూరు పట్ల కూడా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి,ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు.

నేడు వరి ధాన్యం కొనుగోలు ఉండదు

నారాయణపేట టౌన్, డిసెంబరు 5 ప్రభాతవార్త : నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్లో గురువారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షాల కారణంగా నేడు వరి కొనుగోళ్ళను నిలిపివేసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం శివారెడ్డి తెలిపారు. గురువారం టెండర్లు జరిపిన వరిని నేడు తూకాలు వేస్తారు. వరి అమ్మకాలకు ఎవ్వరూ రావొద్దని సూచించారు. కందుల కొనుగోళ్ళు మాత్రం యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు. పేట వ్యవసాయ మార్కెట్ లో సుమారు 2 వేల బస్తాలధాన్యం తడిసినట్టు తెలిపారు. అనంతరం తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. శివారెడ్డి వెంట డైరెక్టర్ శరనప్ప, సెక్రటరీ భారతి, సూపర్వైజర్ లక్ష్మణ్, తో పాటు తదితరులు ఉన్నారు.

ఎల్ఓసి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి

నారాయణపేట టౌన్, డిసెంబరు 5 ప్రభాతవార్త : దామర్ గిద్ద మండల కంసాన్ పల్లి గ్రామానికి చెందిన మంగు చంద్రప్ప ఆరోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో ఉండటంతో బ్రెన్ సర్జరీ చేయాలని డాక్టర్లు సూచించారు. గ్రామ నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన పర్ణిక రెడ్డి గురువారం 250000 ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు సుదర్శన్‌గౌడ్, వెంకటప్ప తదితరులు ఉన్నారు.

7న జరిగే బంద్‌ను విజయవంతం చేయాలి

నారాయణపేట టౌన్, డిసెంబరు 5 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆటో స్టాండ్ కొత్త బస్టాండ్ దగ్గర ఈనెల 7న జరిగే ఆటో, క్యాబ్, ట్రాక్స్ డ్రైవర్స్ బంద్ ను విజయవంతం చేయాలని గురువారం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) జిల్లా కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో, టాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7న ఒక్క రోజు రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతం చేసి చలో హైదరాబాద్ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆటోక్యాబ్ డ్రైవర్లకు అధికారంలోకి రాగానే సంవత్సరానికి 12,000 ఇస్తామని ప్రకటించడం జరిగింది. ఈ హామీని వెంటనే అమలు చేయాలన్నారు. ఆటో క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 15000 రూపాయలు ఇవ్వాలి, ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమంలో ఏర్పాటు చేయాలి, ఓలా, ఉబర్, రాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీలర్లు నిషేధించాలి,ఆటోలకు థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్‌రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలన్నారు. యాక్సిడెంట్ భీమను 10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపజేయాలి, 50 సంవత్సరాల నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలి, రాష్ట్రంలో ఆటోలకు, క్యాబ్ లకు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏ నరసింహ, తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు, మాణికప్ప, సాబీర్, వెంకటేష్, నరసింహ, రాము, చందు, మహేష్, నరేష్, రఫిక్‌తో పాటు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

హాస్టళ్ళలో మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

నారాయణపేట టౌన్, డిసెంబరు 5 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్సీ, మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను గురువారం బిఆర్ఎస్ నాయకుల గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు హాస్టళ్లను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించాలని వంట నిర్వాహకకు సూచించారు. హాస్టళ్లను సందర్శించిన వారిలో నాయకులు శివ, కోలు నరేష్, మల్లేశ్, బసప్ప, వహీద్, మోలాలి తో బాటు తదితరులు ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా జి శ్రీనివాస్

చిన్నంబావి, డిసెంబరు 5 ప్రభాతవార్త : మండల యూత్ కాంగ్రెస్ గత రెండు నెలల కిందట జరిగిన ఎన్నికలలో చిన్నంబావి మండల అధ్యక్షునిగా మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు యువనేత జూపల్లి అరుణ్ బలబరిచిన ్నగగారి శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షుడిగా, మండల ఉపాధ్యక్షుడిగా విభీషణ్ యాదవ్ లు ఎన్నికయ్యారు. ఎన్నికల్లో బలపరిచి గెలిపించిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల అందరికీ అభినందనలు తెలిపారు.

పదో తరగతి ఫలితాలలో మెరుగుదల..

ఆహార నాణ్యతలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

గద్వాల డిసెంబరు 5 ప్రభాతవార్త: పదవ తరగతి ఫలితాల మెరుగుదల, ఆహార నాణ్యత పర్యవేక్షణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు పదవ తరగతి పరీక్షలు,ఫుడ్ పాయిజన్ పై విద్యా శాఖ అధికారులు, తహశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఫలితాలను, హాజరు పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులు విద్యార్థులపై శ్రద్ధ వహించి, వారి ఫలితాలను మెరుగు పర్చేందుకు కృషి చేయాలని ఆదేశించారు. గతంలో పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో రెండో చివరగా నిలిచిన పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని, ఈసారి నిర్వహించే పదవ తరగతి ఫలితాల పురోగతిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఉపాధ్యాయులు, విద్యా సంస్థలు, సంబంధిత అధికారుల ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. విద్యార్థులలో శ్రద్ధ, నేర్చుకునే తపన,పాఠాలు అర్థం అయ్యే విధంగా బోధించాలని, హాజరు శాతం పెంచడంలో అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలాని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సబ్జెక్టు వారీగా విద్యార్థుల ఫలితాలను పరిశీలించి, ఫలితాలను మెరుగుపర్చేందుకు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రతి మండలంలో విద్యార్థుల క్రమశిక్షణ, హాజరు పెంచడం, డ్రాప్ అవుట్లను నివారించడం, మంచి అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఉపాధ్యాయులు సమయానికి తరగతులకు రాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫెయిల్ అవుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, డ్రాప్ అవుట్లు ఉన్న విద్యార్థుల జాబితాను తయారుచేసి వారికి కౌన్సిలింగ్ ద్వారా పాఠశాలకు తిరిగి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు తెలిపారు.ప్రతి ఉపాధ్యాయుడు సమయాన్ని అనుసరించి తరగతులునిర్వహించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులపై విద్యాసాధన కోసం క్రమశిక్షణ, ఆరోగ్యం, మరియు సమయపాలనపై పూర్తిగా దృష్టి పెట్టాలన్నారు. అలాగే జిల్లాలోని వసతి గృహాలలో ఫుడ్ పాయిజన్ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అందుకు సంబంధించి

ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓల సమవేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

ప్రతి ఎం.పి.డి.ఓ,తహశీల్దార్లు వారిపరిధిలోని పాఠశాల హాస్టళ్ళను పరిశీలిస్తూ ఆహార నాణ్యతను తనిఖీ చేయాలని, తర్వాత గూగుల్ ఫారం ద్వారా అప్డేట్ చేయాలని ఆదేశించారు. హాస్టల్, పాఠశాలల్లో ఆహారం తనిఖీ చేసే సమయంలో గూగుల్ ఫారం అప్‌డేట్ చేయడం కోసం ప్రశ్నల వివరాలను పూరించడంపై శిక్షణ ఇవ్వడంజరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూచించిన ఫుడ్ సూపర్వైజర్ ఒకరు, మెస్ కమిటీ ఉంటుందని తెలిపారు.మెనూ సరైన విధంగాపాటించాలని అన్నారు. భోజనాలకు ముందు విద్యార్థులు తమ చేతులను శుభ్రంగా కడుక్కోవాలని తెలియపరచాలన్నారు.పాఠశాలలు, హాస్టళ్లలో ఇతరులకు ప్రవేశాన్ని నిషేధించాలని ఆదేశించారు. ముఖ్యంగా బాలికల పాఠశాలలు, హాస్టళ్లలోఎవరూ అనధికారికంగా ప్రవేశించకుండా ఖచ్చితంగా పర్యవేక్షించాలి అన్నారు. అనంతరం సీఎం కప్ 2024 క్రీడల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించి,షెడ్యూల్ ప్రకారం జిల్లాలో పాటలపోటీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, జెడ్పి సిఈఓ కాంతమ్మ, జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్‌గని, డి.పి.ఓశ్యామ్ సుందర్,అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, స్పెషల్ ఆఫీసర్స్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాళ్లు, ఇతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధనంతో ప్రభుత్వం సంబురాలు చేసుకోవడం విడ్డూరంగా ఉంది

- బిజెపి మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

కల్వకుర్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే ప్రజాధనంతో ప్రభుత్వం సంబురాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని బిజెపి మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ 100రోజుల్లో గ్యారంటీలు పూర్తిచేస్తామని, సంవత్సర కాలంలో హామీలు అమలు చేస్తామని చెప్పి నేటికి ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేకపోయిందన్నారు.కాంగ్రెస్ వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో ఛార్జ్ షీట్ విడుదల చేశారు. ఏడాది పాలనలో ఇచ్చిన హామీలు, గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకులు స్పందించాలన్నారు.నరేంద్ర మోడీ పదేళ్ల పాలనపై చర్చించాలని రేవంత్ రెడ్డి పేర్కొంటున్నారని, ఈ విషయంపై ఎక్కడైనా చర్చించేందుకు మేం సిద్ధంగా ఉన్నామన్నారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ప్రజలకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ హామీ

ఛార్జీ షీట్ విడుదల చేస్తున్న దృశ్యం

లు వైఫల్యాలపై నేటి నుంచి రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఛార్జ్ షీట్ విడుదల చేస్తామన్నారు. బైక్ యాత్రలు నిర్వహిస్తాం, ప్రజాక్షేత్రంలో రేవంత్ ప్రభుత్వం చేసిన తప్పులను ఎండగడుతామన్నారు.విలేకరుల సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ యెన్నం శేఖర్‌రెడ్డి, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, మాజీ జడ్పీటీసీ కందె హరిప్రసాద్, తాలూకా నాయకులు గోరటి నరసింహ,బండల రామచంద్రారెడ్డి,దండు శ్రీనివాసులు, పెద్దయ్య యాదవ్, బోడ నరసింహ, సురేందర్ గౌడ్, శ్రీకాంత్ సింగ్, మన్య నాయక్, బాలస్వామి, ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయండి

దేవరకద్రలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

దేవరకద్ర, డిసెంబరు 5 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలని వాటిని ఏబిసిడిలు పంచాలని జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. మాదిగల అసెంబ్లీ నియోజకవర్గాల సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన పిడమర్తి రవి మాట్లాడుతూ "పంజాబ్ రాష్ట్రంలో ఆ ప్రభుత్వం 20 శాతానికి ఎస్సీ రిజర్వేషన్లు పెంచిందని, కర్ణాటక ప్రభుత్వం 17 రిజర్వేషన్ పెంచాలని రిజర్వేషన్ పెంచితే చలానా రాష్ట్రంలో ఉన్న మాల మాదిగల మధ్య విభేదాలు తగ్గుతాయని తద్వారా మాదిగల మాలదామాషా ప్రకారంరిజర్వేషన్లు వస్తాయని. భారతదేశంలోని వ్యతిరేకమైన బిజెపి మనువాద ప్రభుత్వం ఈ వి డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లలో రెండుశాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు10 రిజర్వేషన్ కల్పించడం సాధ్యమైనప్పుడు జనాభాలో అత్య ధికంగా ఉన్న దళితుల జనాభా దామాషాకు అనుగుణంగా భారత్ దేశ వ్యాప్తంగా 20శాతం రిజర్వేషన్ అమలుచేయాలని అన్నారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు స్వయంగా ప్రకటించిన ప్రకటనకు అనుగుణంగా మాదిగలకు14 శాతం గురించి రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తే ఉమ్మడి మహబూబ్‌నగర్‌జిల్లాకు జనాభాకుఅనుకూలంగా రిజర్వే షన్ ఫలాలు అందుతాయని అన్నారు.మంత్రివర్గ విస్తరణతో వర్గీక రణ వ్యతిరేక ఉద్యమం అంతమవుతుందని అదికేవలం కొందరు మంత్రి పదవి కోసంచేస్తున్న కృత్రిమ ఉద్యమంఅని అన్నారు.ఈ కార్యక్రమంలో మదనాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాక ప్రశాంత్, మహబూబ్నగర్ జిల్లామాదిగ జేఏసీ అధ్యక్షులు బుర్రసురేష్, కె.రాములు,గడ్డమీది గోపాలకృష్ణ,బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మెట్టే యాదన్న, కొత్తపల్లి కృష్ణ, పాతూరి రమేష్, గురిట దినేష్,రామలింగం, కాలేనరేందర్, శాంతయ్య, యాంకి రమేష్, అరుణ్, తదితర మాదిగ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

మంచినీటి విశిష్టతపై అవగాహన

గద్వాల డిసెంబరు5 ప్రభాతవార్త: ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా గ్రామీణ హ్యాబిటేషన్లలో మంచి నీటి విశిష్టత, దాని వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి చేసుకుంటున్నందున గ్రామీణ నీటి సరఫరా పథకం ద్వారాగ్రామాలలో సరఫరా అయ్యే మిషన్ భగీరథ మంచినీటి వినియోగం దాని విశిష్టతపై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గురువారం జిల్లాలోని ముల్కూపూర్, మార్లబీడు, ధర్మవరం, ఇక్లాస్ పూర్ గ్రామాలలోని ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకులను క్లోరినేషన్ చేసి పరిశుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. మిషన్ భగీరథ నీరు వినియోగంపై ప్రజలకు పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈలు, గ్రామ మంచినీటి సహాయకులు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేసేవరకు బీజేపీ పోరాటం

రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగురావు నామాజీ

కొత్తకోట రోడ్ షోలో మాట్లాడుతున్న నాగురావు నామాజీ

కొత్తకోట డిసెంబరు 5 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు బీజేపీ పార్టీ పోరాడుతుందని, 420 మాటలతో ప్రజలను మరోసారి మోసం చేయాలనీ చుస్తే అంతు చూస్తామని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగురావు నామాజీ అన్నారు.గురువారం కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కొండా ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేవరకద్రనియోజకవర్గంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వేముల గ్రామం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ దేవరకద్ర, చిన్న చింతకుంట, కురుమూర్తి మీదుగా కొత్తకోట వరకు కొనసాగింది. అనంతరం పట్టణ చౌరస్తాలో రోడ్ షోలో నామాజీ మాట్లాడుతూప్రజల సమస్యలు, రైతన్నల కష్టాలు తెలుసుకుంటూ ముందుకు సాగమని ఎవరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై సానుకూలత చూపడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల ముందు 6 గ్యారంటీలు 420హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించడానికి భారతీయ జనతా పార్టీ 6 గ్యారంటీలు 66మోసాలు అనే నిదానంతో ప్రజల ముందుకు వచ్చిందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ప్రజల సొమ్ము దోచుకుంటుందని అన్నారు.భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ఉండి ప్రభుత్వంపై పోరాడుతుందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతిగ్రామంలో సర్పంచ్‌గా పోటీ చేసి గెలవాలని కార్యకర్తలనుకోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజి అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ భరత్ భూషణ్, సాయిరాం, రాధాకృష్ణ, మాధవరెడ్డి, రవీందర్‌రెడ్డి, రవి,సభ్యత్వనమోదుఇంచార్జ్ నారాయణరెడ్డి,వివిధ మండలాల అధ్యక్షులు,ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జూన